# Andhra Jyothi

## ఈ నెల14 నుంచి 2011 గ్రూప్-1 మెయిన్స్

హైదరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): గ్రూప్-1(2011) మెయిన్స్ పరీక్షలు ఈ నెల 14న ప్రారంభం కానున్నాయి. పరీక్ష నిర్వహణకు టీఎ్‌సపీఎస్సీ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ పరీక్షల కోసం హైదరాబాద్‌లో 17 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ పార్వతీ సుబ్రమణ్యన్ పేర్కొన్నారు. ఉదయం 8.30 నుంచి 9.15 మధ్య అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. 45 నిమిషాల్లో విద్యార్థుల వేలిముద్రలను బయోమెట్రిక్ ద్వారా సేకరిస్తారు. విద్యార్థులు తమవెంట హాల్‌టికెట్, ఫొటో ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు.